## రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత



వెంకటరాముడు కుటుంబసభ్యులకు బీమా చెక్కు అందచేస్తున్న దృశ్యం

**యాడికి, ఆగస్టు 25 ప్రభాతవార్త**

మండల కేంద్రం ఎంపిడిఒ కార్యాలయం సమీపంలో సోమవారం ఎంపిడిఒ వీర్రాజు చేతులు మీదుగా ఓబులాపురం గ్రామానికి చెందిన బోయ వెంకటరాముడు కుటుంబానికి 2 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు అందజేశారు. ఓబులాపురం గ్రామానికి చెందిన బోయ రాముడు కుమారుడు వెంకటరాముడు ఏప్రిల్ నెలలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో ఎయిర్టెల్ బ్యాంకు అధికారులకు సమాచారం చేరవేయడంతో , వారు వివరాలు సేకరించి ప్రమాద బీమా 2 లక్షల రూపాయల చెక్కును ఎంపిడిఒ వీర్రాజు చేతుల మీదుగా వెంకటరాముడు కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఛత్రపతిరెడ్డి, జగదీష్, నవీన్‌శెట్టి, సంపంగి శ్రీనివాసులు, బాషా, విష్ణువర్ధన్, ఆదిరెడ్డి, షణ్ముఖరెడ్డి, మారుతి, శ్రీకాంత్, చింతా నరేష్, కోడూరు రాజా, రంగారెడ్డి, యుగంధర్‌రెడ్డి, ఓబుళపతి, బాలు, సుదర్శన్, రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన పింఛన్లు పునరుద్ధరించాలని వినతి



తహశీల్దార్ రాముకు వినతిపత్రం అందచేస్తున్న వైసిపి నాయకులు

**యల్లనూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త**

తొలగించిన పింఛన్లు పునరుద్దరించాలని కోరుతూ సోమవారం వైసిపి శింగనమల సమన్వయకర్త డాక్టర్ శైలజానాథ్ ఆదేశాల మేరకు వైసిపి మండల కన్వీనర్ శివశంకర్ ఆధ్వర్యంలో తహశీల్దార్ రాముకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ అర్హత వున్న వికలాంగుల పింఛన్లు సైతం వెరిఫికేషన్ పేరుతో తొలగించడం దారుణమన్నారు. తిరిగి వాటిని పునరుద్దరించాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు విష్ణునారాయణ, తిరుమలాపురం కృష్ణారెడ్డి, యల్లనూరు కిరణ్, పెద్దమల్లేపల్లి చంద్ర. 85 నిట్టూరు రవికుమార్, భాస్కర్‌రెడ్డి, గంగిరెడ్డి, పెద్దమల్లేపల్లి వీరశేఖర్, గడ్డంవారిపల్లి రామకృష్ణారెడ్డి, ఓబులరెడ్డి, లక్షుంపల్లి మల్లారెడ్డి, వాసాపురం నాగభూషణం, శ్రీరాములు, బుక్కాపురం రామాంజినేయులు, మునీంద్ర, రామ్మోహన్, మద్దిలేటిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 97 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్. ఓబులేసు, ఎంవి సుబ్బయ్య, లోమడ రాము, మానుకిందోళ్ల వెంకటేష్, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో అంబరాన్ని తాకుతున్న వినాయకుని ఆగమనం వేడుకలు

-రజకవీధి వక్రతుండా యూనియన్
40 ఏళ్ల వినాయక ఉత్సవాల సంబరాలు
-హైదరాబాద్ నుండి తాడిపత్రికి చేరుకున్న గణనాథుడు
-చుక్కలూరు రోడ్డు శ్రీఆంజనేయస్వామి విగ్రహం వద్ద నుండి భారీ వినాయకుని ఆగమనం ర్యాలీ
-చిన్నాపెద్దా తేడా లేకుండా సంతోషంగా పాల్గొన్న పట్టణవాసులు



వినాయకుని విగ్రహం వద్ద సందడి వాతావరణం నెలకొన్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త**

తాడిపత్రిలో వినాయకుని ఆగమనం వేడుకలు ముంబై తరహాలో అంబరాన్ని తాకుతున్నాయి. వినాయకచవితి వేడుకలకు రెండు రోజుల సమయం ఉన్నప్పటికీ వినాయకుని ఆగమనం పేరుతో వైభవంగా స్వాగతం పలుకుతూ భక్తుల కోలాటాల నడుమ చిన్న పెద్ద తేడా లేకుండా సందడి వాతావరణంలో ఆ విఘ్నేశ్వరుడికి ఘనస్వాగతం పలుకుతున్నారు. పట్టణంలోని రజకవీధికి చెందిన వక్రతుండా యూనియన్ 40 ఏళ్ల సెలబ్రేషన్ ఉత్సవాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

## విశేష అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు వెండిముఖ కవచంతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్, కమిటీ సభ్యులు రంగనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయకచవితి వేడుకలు ప్రశాంతంగా కలిసి మెలిసి సోదర భావంతో జరుపుకోవాలి

- తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి

**పెద్దవడుగూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త**

వినాయకచవితి వేడుకలను ప్రశాంతంగా కలిసి మెలిసి సోదర భావంతో జరుపుకోవాలని తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్ కుమార్ చౌదరి పేర్కొన్నారు. సోమవారం పెద్దవడగూరు పోలీసు స్టేషన్‌లో ఆయన సిఐ రామ సుబ్బయ్య, ఎస్ఐ ఆంజనేయులుతో కలిసి ఉత్సవ



పాల్గొన్న శాంతి కమిటీ సభ్యులు

కమిటీ నిర్వాహకులు, మత పెద్దలతో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్‌పి మాట్లాడుతూ వినాయక విగ్రహాల మంటపాల వద్ద తాత్కాలిక సిసి కెమెరాలను అమర్చుకునే విధంగా చూడాలన్నారు. ఖచ్చితంగా రాత్రివేళల్లో విగ్రహాల వద్ద ఒకరు కాపాలా ఉండే విధంగా ఉత్సవ కమిటి సభ్యులు చూడాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా అందరూ సహకరించాలన్నారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో పోలీసుల సూచనలు పాటించాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే అనుమతులు ఇవ్వమన్నారు. అనుమతులు పొందాలంటే ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. పెద్దవడగూరు మతసామరస్యానికి స్ఫూర్తిగా నిలిచిందని కుల, మతాలకు అతీతంగా ప్రశాంతమైన వాతావరణంలో కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలన్నారు. పుకార్లు, వదంతలను ప్రచారం చేయకూడదని వాటిని నమ్మవద్దన్నారు. సోషల్ మీడియా, వాట్సప్ గ్రూప్‌లపై జిల్లా పోలీసులు నిఘా ఉంచారన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను పటిష్టం చేస్తామన్నారు. ఈ సమావేశంలో సిఐ రామసుబ్బయ్య, ఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛన్లు తొలగించడం దారుణం



ఎంపిడిఒకు వినతిపత్రం అందచేస్తున్న వైసిపి నాయకులు

**పుట్లూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త**

వికలాంగుల పింఛన్లు తొలగించడం దారుణమని వైసిపి శింగనమల సమన్వయకర్త డాక్టర్ శైలజానాథ్ ఆదేశాల మేరకు సోమవారం మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడిఒ అలివేలమ్మకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలగించిన వికలాంగుల పింఛన్లను తిరిగి కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, గూడూరు శివారెడ్డి, జయరాంరెడ్డి, రామాంజినేయరెడ్డి, మహేశ్వరరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, చక్క గంగరాజు, శేఖర్, బాలరాజు, రామకృష్ణ, ఓబులేష్, తిరుపతయ్య, ఆసితూ, నాగభూషణ, రాంకేశవ, సాంబశివారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిట్టూరు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ



విచారణలో పాల్గొన్న విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు

**యాడికి, ఆగస్టు 25 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం జాతీయ ఉపాధి హామీ పథకంకు సంబంధించి నిట్టూరు గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రంగస్వామిపై కొందరు ఫిర్యాదు చేయడంతో వాటిపై విచారణ జరిపేందుకు జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు సోమవారం గ్రామస్తులతో విచారణ చేపట్టారు. అయితే రంగస్వామిపై విచారణను కొన్ని కారణాల వల్ల శుక్రవారంకు వాయిదా వేసినట్టు సమాచారం. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు. విజిలెన్స్ అధికారి సలీంబాష. ఏపిఒ మద్దిలేటి పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న చింతా రంగస్వామి కుటుంబసభ్యులు

**యాడికి, ఆగస్టు 25 ప్రభాతవార్త**

యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో వున్న అగాపే ఆశ్రమంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంత జనశక్తి విలేకరి చింతా రంగస్వామి, రాధిక దంపతుల కుమార్తె వర్షసాయిమణి పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా విలేకరి చింతా రంగస్వామి మాట్లాడుతూ తన కుమార్తె పుట్టిన రోజును అగాపే ఆశ్రమంలో పెద్దల సమక్షంలో జరుపుకోవడం సంతోషంగా వుందని వారి ఆశీస్సులు తన కుమార్తెపై ఎప్పుడూ వుండాలని కోరుకున్నారు. అనంతరం విలేకరి రంగస్వామి కుటుంబసభ్యులు వృద్ధులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో చందన శ్రీనివాసులు, ఫారుక్, పెండేకల్లు నారాయణస్వామి, గూండా రామకృష్ణ, పోలా రామాంజనేయులు, రంగం శ్రీనివాసులు, సెల్ పాయింట్ జన, సింహం రాము, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా విలేకరి కుమార్తెకు శుభాకాంక్షలు తెలియచేసి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**యల్లనూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త**

యల్లనూరు మండలం ఎస్.కొత్తపల్లి గ్రామ శివారులో ఈనెల 22వతేదీన కురుబ కులస్తుడు నవీన్‌కుమార్ ఇదే గ్రామం ఎస్‌సి కులానికి చెందిన ఎం.చిన్నరెడ్డప్పపై చిన్న తగాదా విషయంలో తలపై కర్రతో కొట్టగా అతను అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. దీంతో గాయపడిన చిన్నరెడ్డప్పను చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. బాధితుని సోదరుడు మల్లుగుండ్ల మాదిగ పెద్దరెడ్డప్ప సోమవారం యల్లనూరు పోలీస్ స్టేషన్‌కు వచ్చి నిందితుడిపై ఫిర్యాదు చేయగా ఎస్ఐ రామాంజనేయరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తొలగించిన దివ్యాంగుల పెన్షన్ పునరుద్ధరించాలి

-వైకాపా జిల్లా దివ్యాంగుల విభాగ అధ్యక్షుడు ఉపేంద్రగౌడ్

**యాడికి, ఆగస్టు 25 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం తొలగించిన దివ్యాంగుల పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ వైకాపా జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు ఉపేంద్రగౌడ్ సోమవారం జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉపేంద్ర గౌడ్ మాట్లాడుతూ జీవనోపాధి కోల్పోయే విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్రంలో దాదాపు లక్ష దివ్యాంగుల పెన్షన్లు తొలగించడం బాధాకరమన్నారు. దివ్యాంగులు తమ రోజూ వారి జీవితం కోసం పింఛన్ పైన ఆధారపడుతున్నారని, పెన్షన్ తొలగింపు వల్ల వారు తీవ్ర ఆర్థిక సంక్షోభానికి గురయ్యే ప్రమాదం వుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలగించిన దివ్యాంగుల పెన్షన్లు వెంటనే పునర్దించాలని, లేకుంటే భారీ ఎత్తున కలెక్టరేట్ ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం, అనంతపురం నియోజకవర్గాల వికలాంగుల విభాగ అధ్యక్షులు కురుబ పాతలింగ, ఆంజనేయులు, వడ్డే ఆంజనేయులు, కాలేస్, కె.ఫక్రుద్దీన్, వికలాంగులు పాల్గొన్నారు.

## సీతారాముల గుడికి విరాళం

**నల్లచెరువు ఆగస్టు 25. ప్రభాతవార్త**



ఆలయ కమిటీ సభ్యులకు విరాళాలు అందజేస్తున్న కొమ్మినేని కుటుంబ సభ్యులు

మండలంలోని పురాతన దేవాలయం పునర్ నిర్మాణం నూతన రూపురేఖలతో అభివృద్ధి చెందుతున్న సీతారాముల గుడికి తమ వంతు విరాళంగా 30. వేల రూపాయలు. కొమ్మినేని కీర్తిశేషులు గంగులప్ప గింగెన్న. జ్ఞాపకార్థం. వీరి కుమారులు కీర్తిశేషులు రామయ్య. ప్రధాన అర్చకులు ఆంజనేయులు దాస్. రెడ్డప్ప దాస్. కుటుంబ సభ్యులు సీతారాముల గుడి నిర్మాణం కొరకు ఈ మొత్తాన్ని ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి. నగేష్ కుమార్. కెసి వెంకటనారాయణ పాల్గొన్నారు.

## ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

**నల్లచెరువు ఆగస్టు 25. ప్రభాతవార్త**

గణపతి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై మక్బూల్ బాషా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయం నందు తాసిల్దార్ జమానుల్లా. ఎంపీడీవో రఘునాథ్ గుప్తా. కలిసి మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలతో సోమవారం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంత వాతావరణ ఉండేవిధంగా ప్రజలు ఆయా పార్టీల నాయకులు సహకరించలని కోరారు వినాయక చవితి పండుగను ప్రజలంతా కలిసి జరుపుకోవాలని పండుగ వేడుకల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గ్రామాలలో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు ఉత్సవ నిర్వహకులు మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని మండపాల వద్ద నియమ నిబంధనలు పాటించాలని ఎస్సై సూచించారు.

## దేవస్థానం హుండీ లెక్కింపు

**నల్లచెరువు, ఆగస్టు 25, ప్రభాతవార్త**



హుండి లెక్కింపు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో మురళీకృష్ణ

మండల పరిధిలోని పుణ్యక్షేత్రమైన పాలపాటి దిని ఆంజనేయ స్వామి దేవస్థానం వారి శాశ్వత హు న్డి లెక్కింపు. కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల ఆలయ అధికారులు ఆలయ అర్చకులు సమక్షంలో సోమవారం నిర్వహించారు. భక్తులు వేసిన ముడుపులు, కానుకలు 6,64,803/ రూపాయలు వచ్చిందని ఆల ఈవో మురళీకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ తనిఖీ అధికారి ఎన్ ప్రసాద్ ఆలయ అర్చకులు ఆంజనేయులు దాస్. నాగరాజు. సంజీవు. రెడ్డప్ప. మరియు భక్తాదులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి వెండి కవచం అందజేత

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త**



ఆలయ కమిటీ చైర్మన్‌కు వెండికవచడం అందచేస్తున్న రాజ్యలక్ష్మి

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన బుగ్గరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో వున్న శ్రీఆంజనేయస్వామికి తాడిపత్రి పట్టణానికి చెందిన చౌడమ్మ గారి రాజ్యలక్ష్మి అనే భక్తురాలు సోమవారం వెండి కవచం అందచేశారు. దాదాపు లక్ష రూపాయలతో తయారు చేయించిన ఈ వెండి కవచానికి ముందుగా పూజలు చేయించి ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్, కమిటీ సభ్యులు రంగనాథ్‌రెడ్డిలకు అందచేశారు. అనంతరం భక్తురాలు రాజ్యలక్ష్మిని ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్, కమిటీ సభ్యులు రంగనాథ్‌రెడ్డి శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మ, మహేష్‌శర్మ, రవిశర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మ, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు భయ్యారెడ్డి మృతి

**అమడగూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త**



భయ్యారెడ్డి (ఫైల్‌ఫోటో)

మండలంలోని చీకిరేవులపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు పెద్దక భయ్యారెడ్డి (72) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తన నివాసంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. భయ్యారెడ్డి టిడిపి పార్టీకి ఎనలేని సేవలు అందించాలని స్టోర్ డీలర్‌గా మంచి గుర్తింపు పొందాడని ప్రతి ఎన్నికల్లో తమ వంతు కుటుంబ సభ్యులతో కలిసి అన్ని కార్యక్రమాల్లో ముందుండేవాడన్నారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటని పార్టీ కార్యకర్తలు శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు పలువురు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కార్మికులుగా పని చేసి మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

**కదిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త**

కదిరి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహించి మరణించిన, పదవీ విరమణ పొందిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) అనుబంధం కదిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహిళా కార్మికులకు 20 రోజుల క్యాజువల్ లీవ్స్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం 2023 సంవత్సరంలో జీవో నెంబర్ 39ని జారీ చేసినా స్థానిక మ ఉన్సిపాలిటీలో అమలు కావడం లేదన్నారు. 39 జీవోను నేటినుంచైనా అమలు చేసే విధంగా 15 రోజుల క్యాజువల్‌సెలవులతోపాటు ఐదు రోజులు కార్మికులకు, 20 రోజులు లీవ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదరి ్శలు జనార్ధన్, తిరుపాల్, కోశాధికారి బాలకృష్ణ, సిఐటియు నాయకులు బాబ్‌జాన్, రామ్మోహన్, మున్సిపల్ కార్మికులు నరసింహామూర్తి, రమణ, లక్ష్మన్న, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## వినాయక చవితి ప్రశాంతంగా జరుపుకోండి

- డిఎస్పీ శివనారాయణస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ శివనారాయణస్వామి

**కదిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త**

వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కదిరి డిఎస్పీ శివనారాయణస్వామి పేర్కొన్నారు. సోమవారం అప్‌గ్రేడ్ సిఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగను, నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. సోదరభావంతో అందరూ కలిసి మెలిసి మతసామరస్యానికి ప్రతీకగా వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలను వివిధ అంశాలపై వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, శాంతికమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేదలందరికీ నివేశ స్థలాలు మంజూరు చేయాలి



ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

**కదిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త**

కదిరి రూరల్ మండలం, రూరల్ పొలంలోని సర్వే నెంబర్ 720, మున్సిపాలిటీలోని సైదాపురం సర్వే నెంబర్ 294లో తాత్కాలికంగా గుడిసెలు వేసుకుని నివాసం ఉన్న పేదలందరికీ ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వాటర్ ట్యాంక్ నుంచి మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే సర్కిల్, నిజాంవలి విగ్రహం మీదుగా తహశీల్దారు కార్యాలయం వరకు పేదలతో కలిసి ర్యాలీ నిర్వహించి తహశీల్దారు కార్యాలయం ఎ దుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దారు కార్యాలయ సిబ్బంది విజయ్‌కుమార్‌కు అంద జేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ నాయకులు జగన్‌మోహన్, సాంబశివ, రామ్మోహన్, బాబ్‌జాన్, నాగేశ్వర, దివాకర్, అమ్మాజాన్ పాల్గొన్నారు.

ఎస్‌టి గురుకుల కళాశాలను

## తనకల్లులోనే కొనసాగించాలి

**తనకల్లు, ఆగస్టు 25 ప్రభాతవార్త**



ఆర్డీఒకు వినతిపత్రం అందచేస్తున్న ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

తనకల్లు మండలానికి మంజూరైన కాలేజీ ఆఫ్‌ఎక్సలెన్స్ (ఎస్‌టి గురుకుల కళాశాల)ను తనకల్లులోనే కొనసాగేలా చూడాని జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్ చెరుకూరి గంగులయ్య సోమవారం ఆర్డీఒకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ తనకల్లు మండలానికి మంజూరు కాబడిన కాలేజ్‌ఆఫ్ ఎక్సలెన్స్ (ఎస్‌టి గురుకుల కళాశాల)ను అనవసరంగా కదిరికి తరలించారన్నారు. తనకల్లులో అన్ని సౌకర్యాలు, వసతి గృహాలు ఉన్నప్పటికీ అనవసరంగా కదిరికి మార్చి అక్కడ అదనంగా ప్రవేట్ భవనాలకు బాడుగ చెల్లిస్తూ ప్రభుత్వ ధనాన్ని వృధా చేస్తున్నారన్నారు. ఆ బాడుగ ఏదో ఆ భవనాల మరమ్మతుకు పెడితే శాశ్వతంగా ఉంటాయన్నారు. తనకల్లులో రెండు ఎస్‌సి బాలుర హాస్టల్స్, ఒక బిసి బాలికల హాస్టల్, ఒక ఎస్‌టి బాలికల హాస్టల్ మూతపడ్డాయని ప్రభుత్వం స్పందించి వెంటనే అక్కడ ఎస్‌సి, ఎస్‌టిలకు రెండు గురుకుల పాఠశాలలను మంజూరు చేయాలని కోరుతూ ఆర్డీఒ ద్వారా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో కదిరి డివిజన్ డివిఎంసి సభ్యులు రాంప్రసాద్ నాయక్, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా జనరల్ సెక్రెటరీ కోటకొండ క్రిష్టప్ప పాల్గొన్నారు.

## డిఎస్‌సిలో సత్తా చాటిన రాగిమేకల హరినాథ్

**అమడగూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త**



హరినాథ్

మండల కేంద్రంలోని రాగిమేకల చలపతి, రాగిమేకల అంజినమ్మ కుమారుడు రాగిమేకల హరినాథ్ పట్టుదలతో కష్టపడి చదివి డిఎస్‌సి ఫలితాల్లో సత్తాచాటాడు. తన లక్ష్య సాధన కోసం కష్టపడి డిఎస్‌సిలో జోనల్ వ్యాప్తంగా పిజిటి మొదటి ర్యాంక్, టిజిటి జోనల్‌లో 12వ ర్యాంక్‌తో, స్కూల్ అసిస్టెంట్ జిల్లా వ్యాప్తంగా 17వ ర్యాంక్‌తో మొత్తం మూడు ఉద్యోగాలకు అర్హత సాధించాడు. తమ బిడ్డకు ఉద్యోగం వచ్చినందుకు తల్లితండ్రులు, విద్య నేర్పిన గురువులు, తన తోటి స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

06ATP27_06ATP27.qxd 25-08-2025 PM 10:51 Page 1



# మందులతో పాటు పౌష్టికాహారం తీసుకుంటే టీబి నయమవుతుంది

**టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచిత మందులతో పాటు ఉచిత పోషకాహార కిట్స్ అందజేత**

బత్తలపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త



ఫుడ్ కిట్లు పొందిన క్షయ వ్యాధి గ్రస్తులతో వైద్య సిబ్బంది

క్షయ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వం అందించే మందులతో పాటు పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధి త్వరగా నయమవుతుందని వైద్యాధికారి అరుణ్ కుమార్ తెలిపారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా క్షయ వ్యాధి సిబ్బంది ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు టిబి ముక్త్ భారత్ అభయాన్ ప్రోగ్రాంలో భాగంగా పోషకాహారం కలిగిన ఫుడ్ బాస్కెట్ కిట్లు అందజేశామన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు14 మంది క్షయ వ్యాధి గ్రస్తులు ఉచితంగా మందులు వాడుతున్నారన్నారు. మందులతో పాటు మంచి పోషకాహారం తీసుకోవడం వల్ల వ్యాధి తగ్గుముఖం పట్టి త్వరగా నయమవుతుందన్నారు. వారి కొరకు ప్రభుత్వమే ఉచితంగా పోషకాహారం నిమిత్తమై వేరుశనగ,కంది బేడలు, రాగి పిండి, గోధుమపిండి, గుడ్లు ఆయిల్, బర్ఫీ అన్నీ కలిపి ఒక కిట్ లాగా అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, సూపర్వైజర్స్ అశ్వర్థ నారాయణ, గౌరమ్మ ఫార్మసిస్ట్ సరస్వతి, జిల్లా టీబీ ల్యాబ్ సూపర్వైజర్ ఎరికలప్ప, ఆంజనేయులు పాల్గొన్నారు.

# సర్పంచ్ మోనాలిసాను సన్మానించిన జిల్లా కలెక్టర్

వజ్రకరూరు ఆగస్టు 25 ప్రభాతవార్త



సర్పంచ్ మోనాలిసాను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

సర్పంచ్ సంవాద్ యాప్ పోటీలలో చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయత్ అనే అంశంపై వీడియో ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచినందుకు క్యూ.సి.ఐ 35 000 రూపాయలు నగదు, ప్రశంస పత్రాన్ని అందించారు. జాతీయస్థాయిలో అనంతపురం జిల్లాను నిలిపి వజ్రకరూరు గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చినందుకు సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ భవనం నందు ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఐఏఎస్,అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ ఐఏఎస్, ఐసిడిఎస్ పిడి నాగమణి , సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్ల సమస్యలు పరిష్కరించండి

**రాష్ట్ర అధికారుల కోరిన జిల్లా యూనియన్ నాయకులు**

బత్తలపల్లి, ఆగస్ట్ 25 ప్రభాతవార్త



సమగ్ర శిక్ష రాష్ట్ర యస్ పిడి శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందిస్తున్న దృశ్యం

విద్యా శాఖ, సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్లు(సిఆర్ఎంటి) సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూనియన్ నాయకులు రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు వెంకట రమణ ఆధ్వర్యంలో సిఆర్ యంటి యూనియన్ నాయకులు సోమవారం గుంటూరు లో వున్న రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ విజయరామరాజును విజయవాడలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావును కలసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సి ఆర్ యం టి లు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యంగా గత 6సంవత్సరాలుగా వేతనాలు పెరగక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, మినిమం టైమ్ స్కేల్ ,హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని విన్నవించారు. అలాగే క్లస్టర్ రీ ఆర్గనైజేషన్ పేరుతో సి ఆర్ ఎం టిలను ఏ,బి క్లస్టర్ లుగా విభజన చేయాలని తీసుకోబోతున్న నిర్ణయం పై పునరాలోచన చేసుకోసుకొని ఏ ఒక్కరికి అన్యాయం చేయకుండా స్థానిక క్లస్టర్, మండలం లోని విధులు చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంపుదలతోపాటు రిటైర్మెంట్ గ్రాట్యుటీ సదుపాయం,ఆరోగ్య బీమా అమలు వంటివి కల్పించాలని కోరారు.ఇందుకు వారు స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పక న్యాయం చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా నాయకులు సాయి, అశోక్ ,రమేష్,శివయ్య,హారన్ బాషా,ఓబులేసు, నరసింహ, కృష్ణప్ప, మురళి,శివానంద తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ పునఃపరిశీలనపై కలెక్టర్‌కి వినతి

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) ఆగస్టు 25 ప్రభాతవార్త:



వికలాంగుల పెన్షన్ పునః పరిశీలన పై కలెక్టర్ కి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కు వికలాంగుల సంఘ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. వినతిలో పేర్కొన్న వివరాల ప్రకారం, 2019 కు ముందు అర్హత గల వికలాంగులకు మంజూరైన పెన్షన్లు, ధ్రువీకరణ పత్రాలను పునఃపరిశీలన పేరుతో రద్దు చేయడం అన్యాయం అని వారు అభిప్రాయపడ్డారు. గతంలో (20192024) వైసీపీ ప్రభుత్వ కాలంలో నకిలీ ధ్రువీకరణ పత్రాలు మంజూరైన వాటిని మాత్రమే గుర్తించి రద్దు చేయాలని, కానీ దశాబ్దాలుగా అర్హత గల వికలాంగులు పొందుతున్న పెన్షన్లు రద్దు చేయడం వారి జీవన ప్రమాణాలను దెబ్బతీస్తుందని వినతిలో పేర్కొన్నారు. అందులో ప్రధాన అభ్యర్థనలు: 2019కి ముందు మంజూరైన వికలాంగుల పెన్షన్లు రద్దు చేయకూడదు.అర్హులైన వారికి పునఃపరిశీలన మినహాయింపు ఇవ్వాలి.నకిలీ ధ్రువీకరణలు గత వైసీపీ ప్రభుత్వ కాలంలో (20192024) మాత్రమే గుర్తించాలి.దశాబ్దాలుగా పెన్షన్ పొందుతున్న వికలాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి.వికలాంగుల సమస్యపై కలెక్టర్ తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీ దివ్యాంగులపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి. ఎం. డి. షఫీ,శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎం. కే. రామంజి నేయులు,రాష్ట్ర దివ్యాంగులమీడియా కోఆర్డినేటర్ గోగుల చక్రపాణి,మారుతీ, వెంకటనాయుడు, ఈశ్వరప్ప, ధను, వీరేష్, దేవి బాయ్, భూదేవి, జిల్లా నలుమూలల నుండి వచ్చిన దివ్యాంగులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరిత్యా నేరం

**-ఉరవకొండ జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గాకళ్యాణి**

**-ఉరవకొండ, చిన్నముష్టూరులో న్యాయ విజ్ఞాన సదస్సులు**

ఉరవకొండ, ఆగస్టు 25 ప్రభాతవార్త



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గాకళ్యాణి

బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని ఉరవకొండ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గాకళ్యాణి అన్నారు. ఉరవకొండ పట్టణంలోని ఎస్ఎల్ఎన్ కాలనీలోపాటు మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో సోమవారం సాయంత్రం న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించి యుపీఎస్ సీఐ బి.మహానందితో కలిసి ప్రజలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు.



హాజరైన ప్రజలు

ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ డి.దుర్గాకళ్యాణి మాట్లాడుతూ అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాల వయసు నిండిన తరువాతే పెళ్లి చేయాలని ఆలోపు పెళ్లి చేస్తే అది చట్టరిత్యా నేరంగా పరిగణించబడి పెళ్లిళ్ళు చేసిన, ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులు అవుతారన్నారు. చిన్న పిల్లలు లైంగిక వేధింపులకు గురికాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నేటి సమాజంలో తరుచూ చిన్న పిల్లలు లైంగిక వేధింపులకు గురవుతున్నారని వారికి గుడ్, బ్యాడ్ టచ్ గూర్చి తల్లిదండ్రుల తోపాటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. పిల్లలపై లైంగిక వేధి ంపులను నిరోధించడానికి ఫోక్సో చట్టం అమలులో ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీల రక్షణ కోసం అత్యాచార నిరోధక చట్టం అమలు అవుతోందని ఎస్సీ, ఎస్టీలను అంటరాని వారిగా చూసినా, కులం పేరుతో ఉద్దేశపూర్వకంగా దూషించి కించపర్చేలా వ్యవహరించినా ఈ చట్టం కింద శిక్షార్హులవుతారన్నారు. పనిచేసే ప్రదేశంలో మహిళలు వేధింపులకు గురికాకుండా నిరోధించడానికి చట్టాలు ఉన్నాయన్నారు. ఎవరైనా పని ప్రదేశంలో వేధింపులకు గురవుతుంటే వెంటనే పోలీసులను సంప్రదించి రక్షణ పొందవచ్చన్నారు. చట్టాలు ప్రజలందరూ స్వేచ్ఛగా, నిర్భయంగా, ప్రశాంతంగా జీవించడానికే రూపొందించబడ్డాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా లీగల్ సర్వీస్ పథకం, కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. చిన్నముష్టూరులో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో వీఆర్వో అరుణ పాల్గొన్నారు.

# హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన కోసం రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలు



ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన దృశ్యం

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) ఆగస్టు 25 ప్రభాతవార్త:

ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు హెచ్ఐవి/ఎయిడ్స్, సుఖవ్యాధులు, కౌమార ఆరోగ్యం, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు జిల్లాస్థాయి రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలు సోమవారం కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించబడ్డాయి.కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చెన్నకేశవ ప్రసాద్, ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ వెంకటరత్నం, సూపర్వైజర్లు రమణ, మురళి, టిబి కోఆర్డినేటర్ నాగేంద్ర, ప్రిన్సిపాల్ జ్యోతిర్లత, ఆర్ఆర్సి నోడల్ అధికారి సంజీవ్ రెడ్డి, జనజాగృతి పియూ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, రెడ్ రిబ్బన్ క్లబ్ నోడల్ లెక్చరర్లు పాల్గొన్నారు.జిల్లా స్థాయి విజేతల వివరాలు:మొదటి బహుమతి: ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల, హిందూపురం విద్యార్థులు ఆర్. భావన, బి. షబ్రీన్,రెండవ బహుమతి: ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెనుకొండ విద్యార్థులు ఎస్. నిజాముద్దీన్ బాబా, ఎస్. షబ్రీన్ తాజ్, మూడవ బహుమతి: ప్రభుత్వ జూనియర్ కళాశాల, తలుపుల విద్యార్థులు ఎం. ఖాదర్ బాషా, టి. బాబు రెడ్డిమొదటి రెండు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు ఈ నెల 26న విజయవాడ కేఎల్ యూనివర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని డీఐఈఓ చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు. విజేతలకు జిల్లా అధికారులు, ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు అందజేశారు.

# వైభవంగా మారమ్మ గౌడ చంద్రమ్మల విగ్రహ ప్రతిష్ఠాపన



ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామ పెద్దలు దృశ్యం

అమరాపురం ఆగస్టు 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని కనకనపల్లి గ్రామంలో మారమ్మ ,గౌడ చంద్రమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నూతనంగా కనకనపల్లిలో పాటు దీన్నేగుడి వద్ద నూతనంగా నిర్మించిన దేవాలయాల్లో సోమవారం ప్రతిష్ఠాపన చేశారు. పురోహితులు శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో హోమం మరియు విశేష పూజ కార్యక్రమాలను విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం సందర్భంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మంజు తారక్, గౌడ డీలర్ తిప్పేస్వామి, రామకృష్ణ, గొంచికార చెన్నారెడ్డి, కేసి ఈర నాగప్ప, సీఎన్ ఉరనాగప్ప, ఎంపిటిసి కెంచప్ప, లోకేష్ తదితరులు మరియు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫలించిన రెండేళ్ల ఎస్సీ రైతు పోరాటం

అమరాపురం ఆగస్టు 25 ప్రభాతవార్త



విద్యుత్ వైర్ లాగిన దృశ్యం

మండల పరిధిలోని దేవగానపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ రైతు హనుమంతరాయ విద్యుత్ సప్లై కోసం రెండేళ్లుగా పోరాటం చేస్తున్నానని ఆయన తనకు న్యాయం జరగలేదని అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి న్యాయం చేయాలని వార్త దినపత్రిక ద్వారా ఆదివారం విన్నవించడం విజేతమే. దీనికి స్పందించిన విద్యుత్ఎఈ సిద్దేశ్వర, విద్యుత్ సిబ్బంది మరియు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు సహకారంతో ఎట్టకేలకు విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ పేర్లను లాగడంతో రైతు కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా రెండేళ్ల విద్యుత్ సమస్య పోరాటం నేటితో పరిష్కారం కావడంతో రైతు హనుమంతరాయప్ప అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రభాతవార్తకు ధన్యవాదాలు తెలిపారు.

# సంక్షేమ వసతి గృహాలకు రెగ్యూలర్ వార్డెన్లను నియమించండి

**-హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బి.మోహన్‌నాయక్**

ఉరవకొండ, ఆగస్టు 25 ప్రభాతవార్త



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న మోహన్‌నాయక్

ఉరవకొండ పట్టణంలోని సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ వసతి గృహాలకు రెగ్యూలర్ వార్డెన్లను నియమించాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బి.మోహన్‌నాయక్ కోరారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ఈ మేరకు తహశీల్దార్ ఎన్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బి.మోహన్‌నాయక్ మాట్లాడుతూ పట్టణంలోని ఒక బీసీ వసతి గృహం వార్డెన్ అదనంగా మరో మూడు వసతి గృహాలకు, సాంఘిక సంక్షేమ వసతి గృహం వార్డెన్‌కు మరో వసతి గృహానికి ఇంచార్జ్‌గా కొనసాగుతున్నారన్నారు. దీంతో వసతి గృహాల నిర్వహణ అస్తవ్యస్థంగా మారిందని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందడం లేదని ఆరోపించారు. వర్షాలు పడి చలి తీవ్రత, దోమలు పెరుగుతున్నాయని విద్యార్థులకు దుప్పట్లు, ట్రంకు పెట్టెలు అందించి సీజినల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఊజీ మాత్రలు మింగి వ్యక్తి ఆత్మహత్య

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలం నామాల గ్రామానికి చెందిన ఆంజనేయులు(60) సన్/ఆఫ్ సుబ్బరాయుడు, అనే వ్యక్తి తన ఇంటిలో ఊజి మాత్రలు వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన నామాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు.. నామాల గ్రామానికి చెందిన ఆంజనేయులు కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. సోమవారం పూజి మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఆంజనేయులు ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. చెన్నెకొత్తపల్లి, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వెంకటాపురంలో మీ సమస్య-మా బాధ్యత

రామగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండలంలోని వెంకటాపురం, కొత్తగేరి, ముత్యాలంపల్లి రగామాలోల మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని సోమవారం టిడిపి నాయకులు, అధికారులు సమన్వయంతో నిర్వహించారు. గ్రామాలలో సమస్యలుంటే అర్జీల రూపంలో తమకు అందజేయాలని అధికారులు తెలపగా పలువురు రేషన్‌కార్డుల విభజన, గృహ నిర్మాణాలు, పింఛన్లు గురించి అర్జీలు ఇచ్చారు. గ్రామాలలో సమస్యలున్నప్పుడు అందరూ కలిసి కట్టుగా ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లితే పరిష్కరించుకోవచ్చన్నారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ సహకరించాలన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలపగా గ్రామానికి అంత కలిసి ఒకరు లేదా ముగ్గురు ఉండగా అవి కూడా చిన్న చిన్న పొరపాట్ల వల్ల జరిగాయని వాటిని సరి చేసి పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీరామ్‌నాయుడు, ఎంపిటిసి శ్రీనివాసులు, లింగాశివానంద, కాంతస్వామి, సుబ్రహ్మణ్యం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పునరుద్ధరించాలని కమీషనర్‌కు వినతి

గుంతకల్లు, ఆగస్టు 25 ప్రభాతవార్త



మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

తొలగించిన వికలాంగుల పించన్లు పునరుద్ధరించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమీషనర్ నయీమ్ అహమ్మద్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా కింద ప్రభుత్వం ఇస్తున్న వికలాంగుల పెన్షన్లను వెరిఫికేషన్ పేరుతో తొలగించారని పేర్కొన్నారు. గత పదేళ్లుగా పెన్షన్లు తీసుకుంటున్న వారికి కూడా ప్రభుత్వం నోటీసులు ఇస్తోందన్నారు. దీంతో పెన్షన్ల మీదే ఆధారపడి జీవిస్తున్న వారు తీవ్రంగా మానసిక ఆందోళనకు గురవుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 20 వేల పింఛన్లను ప్రభుత్వం తొలగించిందని గుర్తు చేశారు. కేవలం ప్రభుత్వం పింఛన్లను తగ్గించుకోవడానికి వైద్యులను పురమాయించి 40 శాతం కంటే తక్కువచూపిస్తోందని ఆరోపించారు.వైద్యులబాధ్యతారాహిత్యంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని ఆయన కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, రామాంజనేయులు, సత్తార్, నాయకులు రామదాసు, బాష, తదితరులు పాల్గొన్నారు.

# నెలనెలా మంజుల అనాథ ఆశ్రమంలో వైద్య శిబిరం

**- బెంగళూరు వైదేహి ఆసుపత్రి వారిచే పరీక్షలు...అనాథ ఆశ్రమ వైద్య శిబిరానికి 100 మంది రాక - మంజుల ఉమెన్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో...ఉచిత వైద్య శిబిరానికి అశేష ఆదరణ**

గోరంట్ల, ఆగస్టు 25 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ప్రముఖులు

మంజుల ఉమెన్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ మరియు వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి బెంగళూరు వారి సంయుక్త నిర్వహణ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఆవరణలో ఆరోగ్య సౌకర్యాలు అందించేందుకు సోమవారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలకు సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, మధుమేహం, గుండె పరీక్షలు అవసరమైన చికిత్స మరియు సలహాలు అందించారు.



వైద్యులను సన్మానిస్తున్న నిర్వాహకులు

చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు వైద్యులు ప్రత్యేకంగా మార్గదర్శనం చేశారు. ఈ శిబిరంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దసంఖ్యలో దాదాపు 100 మంది రోగ పీడితులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ప్రతి నెలా వైద్య శిబిరం నిర్వహించేందుకు వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి బెంగళూరు వారు ముందుకు రావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజుల ఉమెన్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మంజులమ్మ, వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి టీమ్ సభ్యులు, డాక్టర్ శ్రావణ్‌కుమార్, నేషనల్ మానవ హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, బిసి ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, ట్రస్ట్ ప్రచార కార్యదర్శి సంపంగి గోవర్ధన్, బత్తల శ్రీనివాసులు, అమడగూరు గాయత్రి, ట్రస్ట్ మెంబర్లు, పాల్గొన్నారు.

# యూరియా నిల్వలపై అధికారుల తనిఖీలు

గుంతకల్లు, ఆగస్టు 25 ప్రభాతవార్త



ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యూరియా నిల్వలు, ధరలపై మండల వ్యవసాయాధికారిని డి.లీనా వసుంధర, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ సుబ్బలక్ష్మితో కలిసి సోమవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని కెజిఎం ఆగ్రో ఏజెన్సీస్, మన గ్రోమోర్ ఎరువుల దుకాణాల్లో రికార్డులను పరిశీలించారు. కెజిఎం ఆగ్రో ఏజెన్సీలో నిల్వల తేడాలను గుర్తించిన అధికారులు 2.070 టన్నుల ఎరువులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిని మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. ప్రధానంగా యూరియాను అధిక ధరలకు విక్రయించినా, కొరత సృష్టించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగ జరిగేలా చర్యలు తీసుకోవాలి

గుంతకల్లు, ఆగస్టు 25 ప్రభాతవార్త



మాట్లాడుతున్న మంజుల వెంకటేష్

వినాయకచవితి పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్ అధికారులను కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే మంచి వాతావరణంలో పండుగ జరుగుతుందన్నారు. గత ఏడాది కొంతమంది అధికారులు మండప నిర్వాహకుల దగ్గర డబ్బులు వసూలు చేసి దౌర్జన్యంగా ప్రవర్తించారని గుర్తు చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో ఊరేగింపులు జరిగే రహదారులపై గుంతలు ఏర్పడడం వల్ల భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆయా ప్రాంతాలను గుర్తించి అధికారులు రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు.

# గుత్తిలో ఘనంగా కిషోర్‌కుమార్ జయంతి వేడుకలు

గుత్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త



కిషోర్‌కుమార్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో శ్రీబాలసుబ్రహ్మణ్యం కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ లెజెండ్ ప్రముఖ గాయకుడు కిషోర్‌కుమార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రవితేజ హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కిషోర్‌కుమార్ దాదాపుగా 2678 పాటలను హిందీలోనూ, మరో మూడు వేల పాటలు ఇతర భాషల్లోనూ పాడి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మల్లికార్జున, కార్యదర్శి డాక్టర్ శాంతిప్రియ, ఆర్గనైజింగ్ కార్యదర్శి గుత్తికోట భాస్కర్, రవితేజ నారాయణస్వామి, జ్ఞానశేఖర్, జాఫర్, హెచ్ఎం ప్రేమ్‌కిరణ్, బింగిప్రతాప్, ఓఎంకె ప్రసాద్, న్యాయవాదులు శ్రీనివాసులు, రసూల్, రవి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంల అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా సుంకన్న



సుంకన్న (ఫైల్‌ఫోటో)

గుత్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త

విద్యాశాఖ గుత్తి డివిజన్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా గుత్తికి చెందిన జెడ్పి జిహెచ్ఎస్ హెచ్ఎం సుంకన్న ఎంపికయ్యారు. అదేవిధంగా సంయుక్త కార్యదర్శిగా పెద్దవడుగూరు మండలం చిత్రచేడు జెడ్పి హెచ్ఎస్ హెచ్ఎం శివశంకర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ మేరకు వారిని పలువురు అభినందించారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ

గుడిబండ ఆగష్టు 25 ప్రభాతవార్త



ఎరువుల దుకాణాలను తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మోరుబాగలు గ్రామంలో ఉన్న ఎరువుల దుకాణాలను వేరువేరు సందర్భాలలో విజిలెన్స్ సిఐ శ్రీనివాసులు, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ సురేష్ కుమార్, తహశీల్దారు శ్రీధర్,సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుళ్ళాయప్ప, మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మోరుబాగలు రైతు సేవ కేంద్రం, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్టోర్స్, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్టోర్స్ ఎరువుల దుకాణాలను తనిఖీలు నిర్వహించి దుకాణాల్లో నిలువ ఉంచిన ఎరువులను అదేవిధంగా ఆన్ లైన్ చేసిన ఎరువులను తనిఖీ చేసారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు పంపిణీ చేయాలని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్పై గోపాలుడు, రైతు సేవ కేంద్రం అధికారులు రుహీన, వెంకటేష్ బాబు, ఎరువు దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

# చీటీల పేరుతో మోసం చేశారని ఎస్పీకి ఫిర్యాదు.

కొత్తచెరువు ఆగస్టు 25 ప్రభాతవార్త.



కప్పల బండకు చెందిన బాధిత రైతులు

పుట్టపర్తి మండల పరిధిలోని కప్పలబండ గ్రామంలో చీటీలు పేరుతో ఒక వ్యక్తి మోసం చేశారని గ్రామానికి చెందిన పలువురు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇదే విషయాన్ని సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ఒకే వ్యక్తిపై నలుగురు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. కప్పల బండ గ్రామానికి చెందిన నారాయణప్ప, అనిత ,టి కృష్ణమ్మ, లు ఎస్పీ ముందు చీటీలు పేరుతో మోసపోయామని వివరించారు. లక్ష రూపాయలు చీటీలు వేయించి నాలుగు సంవత్సరలైన ఎత్తిన చీటీ మొత్తం ఇవ్వలేదని వారు వాపోయారు. తమకు న్యాయం చేయాలని వారు ఎస్పీని కోరగా స్పందించిన ఎస్పీ అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మాల్యవంతంలో వైభవంగా శ్రీకృష్ణుడి గ్రామోత్సవం

బత్తలపల్లి, ఆగస్ట్ 25 ప్రభాతవార్త


మాల్యవంతంలో శ్రీకృష్ణుని ప్రతిమను ఊరేగిస్తున్న గ్రామస్తులు

మండలంలోని మాల్యవంతం గ్రామంలో గత పది రోజులుగా పూజలు అందుకున్న శ్రీకృష్ణుడికి సోమవారం గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలో ఈ నెల 16వ తేదీన శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వేడుకలను వైభవోపేతంగా జరుపుకున్నారు. మంగళవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకలలో పాల్గొన్నారు. పది రోజులు పాటు శ్రీకృష్ణుని జన్మవృత్తాంతాన్ని భక్తులకు వివరించారు. దీంతో శ్రీకృష్ణ జపంతో మార్మోగింది. అనంతరం శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కోలాటం, భజనలతో ఊరేగింపు కొనసాగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బత్తలపల్లి తహసీల్దార్ స్వర్ణలత.. ఎంపీడీఓ నరసింహనాయుడు. ఈ ఆర్డీ క్రిష్ణప్పలు హాజరయ్యారు వల్లకీ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంత ప్రబోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మాల్యవంతం కమిటి అధ్యక్షులు మాలపాటి సూర్యనారాయణ, సభ్యులు పత్తిపాటి రంగానాయుడు, బాలిరెడ్డి, సాయి కిరణ్, గోనుగుంట్ల లోకేష్, కుంటాల సూరీ, లక్ష్మీనారాయణ ఆచారీ తదితరులు పాల్గొన్నారు.

# ఆధిపత్య పోరుతో బీసీ నేతపై దాడి

## పరామర్శించిన వాల్మీకి నాయకులు

బత్తలపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త


గాయపడిన ముష్టూరు సాంబాను పరామర్శిస్తున్న జిల్లా వాల్మీకి నాయకులు

అధికార పార్టీ నాయకుల మధ్య జరిగిన ఆధిపత్య పోరులో బీసీ సామాజిక వర్గానికి చెంది నరాఘవపల్లి సాంబపై దాడి చేశారని, కులం పేరుతో దూషిస్తూ దాడి చేయడం విచారకరమని వాల్మీకి నాయకుల పేర్కొన్నారు. సోమవారం జిల్లా వాల్మీకి నాయకులు ఘర్షణలో గాయపడిన ముష్టూరు సాంబాను వాల్మీకి సోదరులు పరామర్శించి దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాను బీసీని కావడం వల్లే దాడికి గురయ్యానని సాంబ వివరించడంతో వాల్మీకి సోదరులు ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ, బీజేపీ నాయకులు అధికారం కోసం బీసీలను ఉపయోగించుకుని, ఆ తర్వాత నిర్లక్ష్యం చేయడం, దాడులకు పాల్పడడం చేస్తున్నారని వాల్మీకి సోదరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు అధికార పార్టీలో ఉన్న కుల రాజకీయాలకు అద్దం పడుతోందని విమర్శించారు. గాయపడిన ముస్టూరు సాంబాను మండలంలోని వాల్మీకి నాయకులతోపాటు, జిల్లా నాయకులు అనంతపురం నరసింహులు, బోయసాంబశివ, వాల్మీకి సంఘం రాయలసీమ ఇంచార్జ్ తాడిపత్రి బుల్లెట్ లింగమయ్య, ముదిగుబ్బ ఈశ్వరయ్య, అప్పరాచెరువు ఈశ్వరయ్య, మందల నరసింహులు, ముదగ ప్రకాష్, అజయ్ తదితరులున్నారు.

# అనుమతి లేని పిస్టల్ కలిగి ఉన్నాడని కేసు నమోదు

బత్తలపల్లి, ఆగస్ట్ 25 ప్రభాతవార్త

మండలంలోని నల్లబోయనపల్లి గ్రామంలో అనుమతి లేని పిస్టల్ కలిగి ఉన్నాడని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సోమశేఖర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నల్ల బోయినపల్లి గ్రామానికి చెందిన బెస్త కౌశిక్ ఇంటి లో అక్రమంగా ఆయుధం ( కంట్రీ మేడ్ పిస్టల్ ) కలిగి వున్నాడని రాబడిన సమాచారం మేరకు సిబ్బంది తో కలసి ఆదివారం రాత్రి 10.45 గంటల సమయం లో రెవెన్యూ సిబ్బంది, పెద్దమనుషుల సమక్షంలో సోదాలు నిర్వహించామన్నారు. ఈ సోదాలలో ఎలాంటి అనుమతి లేకుండ ఆయుధం కలిగి ఉన్నాడని బెస్త కౌశిక్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఎంబీబీఎస్‌లో ఉచితసీటు సాధించిన విద్యార్థి

## తల్లి ఆశయ సాధనకోసం కృషి చేస్తా

అమరాపురం ఆగస్టు 25 ప్రభాతవార్త


ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థి దృశ్యం

మండల పరిధిలో బసవనపల్లి గ్రామంలో మరియు మండలంలో వివిధ ప్రాంతాల్లో ఆరోగ్య కార్యకర్తగా దాదాపు 26 సంవత్సరాలు విధులు నిర్వహించిన దివంగత వన్నూరక్క సోమనాథరెడ్డి కుమారుడు రాహుల్ సాయి ఎంబీబీఎస్ నందు ఫ్రీసీటు సాధించి తన తల్లి కోరికను తీర్చిన ఘనతను సాధించినట్లు గ్రామ ప్రజలు సోమవారం పేర్కొన్నారు. రేణిగుంటలోని బాలాజీ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉచిత ప్రభుత్వ సీటును సంపాదించి తన తల్లికి అంకితం చేస్తున్నట్లు రాహుల్ సాయి పేర్కొన్నారు. తల్లి ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తూ స్వర్గస్తులైనందున, తన తల్లి ఆశయాలను తీర్చాలనే తపనతో చదివినట్లు తద్వారా ఎంబిబిఎస్ కోర్సును కూడా పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తానని పేర్కొన్నారు. రాహుల్ సాయితోపాటు తండ్రి సోమనాథ్ రెడ్డి కి స్థానిక నాయకులు, దివంగత వన్నూరక్క శ్రేయోభిలాషులు అభినందించడంతోపాటు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని విద్యార్థి రాహుల్ సాయిని బసవనపల్లి పంచాయతీ నాయకులు ప్రజలు ఆశీర్వదించారు.

# ఆమిద్యాలలో ఘర్షణ-వ్యక్తికి గాయాలు

## -ఐదుగురికిపై కేసు నమోదు చేసిన పోలీసులు

ఉరవకొండ, ఆగస్టు 25 ప్రభాతవార్త


గాయపడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న సూర్యనారాయణ

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో సోమవారం ఉదయం జరిగిన ఘర్షణకు సంబంధించి బాధితుడు సూర్యనారాయణ పిర్యాదు మేరకు గ్రామానికి చెందిన ఆనంద్, అతని కొడుకు ఎర్రిస్వామి, తమ్ముడు భీమా, చెల్లెలు అనందలక్ష్మి, ఆమె కొడుకు శివపై కేసు నమోదు చేయడం జరిగిందని యుపీఎస్ సీఐ బి.మహానంది తెలిపారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాన్న భోజనం నాణ్యత విషయంలో ఆమిద్యాల సుంకరత్నమ్మ, ఆనంద్ వర్గం మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ క్రమంలోనే పాఠశాల సోమవారం వద్దకు ఆనంద్ వెళ్లి హెచ్ఎంతో మాట్లాడుతున్న క్రమంలో అక్కడికి వెళ్లిన సుంకరత్నమ్మ మధ్య మాటమాట పెరుగగా అక్కకు మద్దతుగా వెళ్లిన సూర్యనారాయణపై ఆనంద్ బడి గంట కొట్టే రాడ్‌తో దాడిచేయగా అతని తలకు రక్త గాయమైందన్నారు. గాయపడిన సూర్యనారాయణ ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందాడని ఆయన పిర్యాదు మేరకు ఐదుగురికిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ బి.మహానంది వివరించారు.

# కూటమి ప్రభుత్వం మోసాలను ఇంటింటికి వెళ్లి వివరించండి

బత్తలపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు మాసపల్లి సాయికుమార్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సూపర్సిక్స్ పేరుతో ప్రజలకు ఆశ చూపి, అధికారంలోకి వచ్చాక ప్రజలకు సంక్షేమం అందించడంలో మోసం చేస్తున్న తీరును ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని గుండా కళ్యాణమండపం నందు ఖబాబ ష్యూరిటీమోసం గ్యారంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిఖ వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు మాసపల్లి సాయికుమార్, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ కుమార్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చెలిమి రామయ్య. జిల్లా కార్యదర్శి ప్రభాకరరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసగించారని, కార్యకర్తలు, నాయకులు చంద్రబాబు మోసాలను ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. కూటమి 15 నెలల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదని ధ్వజమెత్తారు. ఉచిత బస్సు పథకంలో ఆంక్షలు విధిస్తూ మహిళలను తీవ్రంగా మోసగించారన్నారు. నాలుగున్నర లక్షల మంది పింఛన్లు తొలగించేందుకు రంగం సిద్ధం చేశారని, ఒకసారి సదరం ఐడీ క్యాన్సిల్ చేస్తే మళ్లీ సదరం ఐడీ జనరేట్ కాదనే విషయం గుర్తు చేశారు. పింఛన్లు పంపిణీకి నెల నెల రూ.5కోట్లు ఖర్చుపెట్టే ముఖ్యమంత్రి ఒక గ్రామంలో వాలంటీర్లు చేసే పనికి ప్రజాదనాన్ని వృథా చేస్తూ పైగా వికలాంగుల్లో సకలి వికలాంగులు పెన్షన్లు తొలగింపు అంటూ వీరు నెల నెలా ఎన్ని కోట్లు ఖర్చు వృథా చేయడం ఎంత వరకు సుబు అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో 25వ తేదీ వరకు రేషన్ పంపిణీ జరిగేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం 4వ తేదీలే తో స్టాక్ బోర్డు పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు గర ఖిప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాలు, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఎన్నికల హామీలను అమలు చేయడం జరిగిందన్నారు. ఈ విషయాలను ప్రజలకు వివరించి రాబోయే రోజుల్లో వైఎస్సార్సీపీ మళ్లీ అధికారంలోకి రావడానికి గ్రామస్థాయి నుంచి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని పిలుపునిచ్చారు. అనంతరం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్‌కోడును అవిష్కరించారు. ఈకార్యక్రమంలోపార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీసభ్యులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు

# విశ్వనాథనాయుడుతో పాటు మరో ఐదుగురిపై హత్యాయత్నం కేసు నమోదు

బత్తలపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త

బొగ్గు వ్యాపారులతో కమీషన్ల కోసం ఆదివారం రాత్రి జరిగిన తెలుగు తమ్ముళ్ల డిష్యుం.. డిష్యుంలో టీడీపీ నేత విశ్వనాథనాయుడుతో పాటు మరో ఐదుగురిపైన హత్యయత్నం కింద కేసు నమోదు చేసినట్లు బత్తలపల్లి ఎస్ఐఐ సోమశేఖర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నల్లబోయనపల్లి గ్రామానికి చెందిన బెస్త కౌశిక్, కట్టకిందపల్లి గ్రామానికి చెందిన విశ్వనాథనాయుడుకు కారు డ్రైవర్గా వెళ్లేవాడన్నారు. ఆ సమయంలో విశ్వనాథనాయుడు వద్ద కౌశిక్ తన అవసరాల కొరకు రూ. 2లక్షలు తీసుకన్నాడన్నారు. తర్వాత కౌశిక్ మొత్తం డబ్బులు తిరిగి ఇచ్చినా కానీ ప్రాంసరీ నోట్టు తిరిగి ఇవ్వకుండా తన వద్దే పెట్టుకొని మరలా బాకీ ఉన్నావని విశ్వనాథ్ నాయుడు అడుగుతంటే తన ప్రవర్తన నచ్చక కౌశిక విశ్వనాథనాయుడు వద్ద డ్రైవర్గా పని చేయడం మానేశాడన్నారు. విశ్వనాదనాయుడు అప్పుడప్పుడు ఫోన్ చేసి నీవు నాకు డ్రైవర్ రావాలని లేకపోతే నాకు ఇవ్వవలసిన డబ్బులు చెల్లించాలని రెండు కాదంటే నిన్ను చంపుతాడనని బెదిరించేవాడని తెలిపారు. ఆదివారం రాత్రి కాశిక్, ఈదుల ముష్టూరు గ్రామానికి చెందిన సాకే సాంబశివుడు అలియాస్. సాంబ ఇద్దరూ బాబా సఫారీ కారులో బత్తలపల్లికి వస్తూ ఉండగా నల్లబోయనపల్లి గ్రామం దాటిన తర్వాత ప్రభుత్వ హైస్కూల్ వద్దకు రాగానే విశ్వనాథనాయుడు తన అనుచరులతో రోడ్డుకు అడ్డంగా వాహనం. నిలబెట్టి సఫారీ కారులో ఉన్న భౌశికు కారులో నుంచి కిందకు లాగి ఇష్టానుసారంగా రోడ్లు, కొడవళ్లతో దాడి చేసి కారును డ్యామేజీ చేశారన్నారు. ఈ సమయంలో ముద్దూరు సాంబ అతనని రక్షించేందుకు వెళ్లగా నువ్వెందుకు అడ్డం వస్తున్నావు రా వాడితో పాటు నిన్ను కూడా చంపుతాడుని ఇష్టానుసారంగా జనవ రాడ్లతో వాడి చేసి తీవ్రంగా కొట్టారన్నారు. గ్రామస్తులు జోక్యం చేసుకుని దెబ్బలు తగిలిన వారిని ఆఫ్రిటి ఆసుపత్రికి 108 వాహనంలో తరలించి చికిత్సలు అందజేశారన్నారు. ఈ కేసులో విశ్వనాథనాయుడుతో పాటు మరో ఐదుగురిపైన హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# భూమి కోసం ఇరువర్గాల మధ్య ఘర్షణ

## ముగ్గురికి తీవ్రగాయాలు

బత్తలపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త


ఘర్షణలో గాయపడిన ఆంజనేయులు, గోపాల్, మంజు

భూమిలో తమకు కూడా కొంత మేరకు వస్తుందని ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలోముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. బత్తలపల్లి పోలీసులు, బాధితులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలాఉన్నాయి. ఆదివారం ధర్మవరంరూరల్ మండలం తిమ్మనకొట్టాల గ్రామానికిచెందిన గోపాల్. ఆంజనేయులు, మంజు మధ్యాహ్నం పొలంవద్ద జేసీబీ తో పనులు చేపించుకుంటున్నట్లు తెలిపారు. ఇంతలో తిరుపాలు, శివయ్య, ముణెయ్యలు భూమిలో తమకు హక్కు ఉందంటూ దాడులకు పాల్పడినట్లు తెలిపారు. కట్టెలతో దాడి చేయడంతో గోపాల్, ఆంజనేయులు, మంజు గాయపడ్డారు. జేసీబీ డ్రైవర్ మరికొందరు ఇరువర్గాల వారిని విడిపించారు. అనంతరం ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకున్నారు. బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సచివాలయంలో ఉద్యోగం చేస్తూ ఉపాధ్యాయ పోస్టుకు ఎంపిక

## -మెగా డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికైన వాల్మీకి కేదార్‌నాథ్

ఉరవకొండ, ఆగస్టు 25 ప్రభాతవార్త


వాల్మీకి కేదార్‌నాథ్

ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన వాల్మీకి కేదార్‌నాథ్ మెగా డీఎస్సీలో సూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్సు) ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ప్రస్తుతం ఆయన అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయంలో వార్డు శానిటేషన్, ఎన్విరాన్‌మెంటర్ సెక్రెటరీగా పనిచేస్తూ ఉపాధ్యాయ వృత్తి చేపట్టాలన్న లక్ష్యంతో ఇంటివద్దనే చదువుకొని మెగా డీఎస్సీలో పరీక్ష రాసి జిల్లాలో 10వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా వాల్మీకి కేదార్‌నాథ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు కావాలన్న కల సాకారమైందని సంతోషం వ్యక్తం చేశాడు.

# ఉరవకొండ ప్రాంతంలో విజృంభిస్తున్న సీజినల్ వ్యాధులు..!

## - జ్వర పీడితులతో ప్రభుత్వాసుపత్రిలో బెడ్లు మొత్తం ఫుల్ - రోజు రోజుకూ పెరుగుతున్న అవుట్ పేషెంట్ల సంఖ్య


ఓపీ గదివద్ద వైద్యం కోసం వేచివున్న రోగాలు, ఓపీ చీటీలు రాయించుకోవడానికి వేచివున్న రోగులు, జ్వరాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

**ఉరవకొండ, ఆగస్టు 25 ప్రభాతవార్త**

ఉరవకొండ ప్రాంతంలో సీజినల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన పదుల సంఖ్యలో జ్వర పీడితులు ఉరవకొండలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లుగా చేరి చికిత్స పొందుతున్నారు. జ్వరాలతోపాటు జలుబు, దగ్గు తదితర అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ప్రతిరోజూ ఓపీ సమయం ప్రారంభమైనప్పటి నుండి ఆసుపత్రి రోగులతో కిటకిటలాడుతోంది. ఓపీ చీటీలు రాయించుకునే ప్రదేశం మొదలు వైద్యం చేయించుకునే, సూది మందు వేయించుకునే గదులవద్ద రోగులు బారులుతీరి కనిపిస్తున్నారు.

గత వారం రోజులుగా ప్రభుత్వాసుపత్రితోపాటు ప్రైవేటు క్లినిక్‌ల్లో ఒకే రద్దీ కనిపిస్తోంది. ఇటీవలి కాలంలో ఉరవకొండ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురవడంతో దోమల వ్యాప్తి అధికమై ప్రజలు మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాల బారిన పడుతుండగా వాతావరణంలో మార్పుల కారణంగా దగ్గు జలుబు, తలనొప్పి లాంటి అనారోగ్య సమస్యలతో బాధపడేవారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. దోమల నివారణకు అనుకున్నంత మేర గ్రామ పంచాయతీలు, వైద్య ఆరోగ్యశాఖ చర్యలు తీసుకోకపోవడంతో పగలు, రాత్రి దోమల ఉద్ధృతితో ప్రజలు రోగాల బారినపడాల్సి వస్తోంది. అదే క్రమంలో పట్టణ, గ్రామీల్లోని తాగునీటి ట్యాంకులను రెగ్యూలర్‌గా శుభ్రంచేసి ప్రజలకు శుద్ధి చేసిన నీటిని అందించడానికి రక్షిత నీటి సరఫరాశాఖ పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షునిగా అవకాశం కల్పించాలి సామకోటి ఆదినారాయణ

పుట్టపర్తి రూరల్ ఆగస్టు 25 ప్రభాతవార్త


మాజీ మంత్రితో సామకోటి ఆదినారాయణ

శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా అవకాశం కల్పించాలని టిడిపి జిల్లాకార్యదర్శి ఆదినారాయణకోరారు. సోమవారంజిల్లా హిందూపూర్ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశానికి విచ్చేసిన జిల్లాఇన్చార్జి మరియు ఇండస్ట్రియల్ కేజీ భరత్ మరియు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నీ కోరారు . ఈ సందర్భంగా సామకోటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో లేనప్పుడు ఐదు సంవత్సరాల అహర్నిశలు కష్టపడి పార్టీ కోసం పనిచేశానన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో టిడిపి పార్టీ కార్యకర్తలకు నాయకులకు వ్యక్తినన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి మరియు మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి ఆశీస్సులు ఉన్నాయని ఇప్పటికైనా అధిష్టానం గుర్తించాలని. ఈ సందర్భంగా ఇన్చార్జ్ మంత్రి స్పందిస్తూ సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా రామకోటి ఆదినారాయణ పేరును పరిశీలిస్తామని తెలియజేశారు.

# జై భీమ్‌రావ్ భారత్ పార్టీ ఉరవకొండ మండల కమిటీ ఎన్నిక

## - జిల్లా ప్రధాన కార్యదర్శి రామప్ప నాయక్

ఉరవకొండ, ఆగస్టు 25 ప్రభాతవార్త


కమిటీ నూతన బాధ్యులతో జై భీమ్‌రావ్ భారత పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామప్పనాయక్

జై భీమ్‌రావ్ భారత్ పార్టీ (జేబీపీ) ఉరవకొండ మండల నూతన కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామప్పనాయక్ సోమవారం తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడిగా షేక్షావలి, ప్రధాన కార్యదర్శిగా రాజేష్, కార్యదర్శిగా రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా హిమేష్‌నాయక్, కోశాధికారిగా రమేష్, గౌరవాధ్యక్షులుగా రాజగోపాల్‌నాయక్‌లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రామప్పనాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి జడ శ్రవణ్‌కుమార్ పార్టీను స్థాపించారన్నారు. వ్యవస్థాపకుల ఆదేశాల మేరకు పార్టీను క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడంలో భాగంగా మండల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ప్రజా సమస్యలు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న అవగాహన కల్గిన వారికి పార్టీ బాధ్యతలు అప్పగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాప్తాడు మండల అధ్యక్షుడు కురుబ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటికలో చేతి పంపుకు మరమ్మతులు చేయించండి

## -పంచాయతీ కార్యదర్శిను కోరిన జనసేన, టీడీపీ నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 25 ప్రభాతవార్త


హిందూ స్మశాన వాటికలో చెడిపోయిన చేతి పంపును చూపుతున్న జనసేన, టీడీపీ నాయకులు

పట్టణంలోని వెలిగొండ రోడ్డులోగల హిందూ స్మశాన వాటికలోని చేతి పంపుకు వెంటనే మరమ్మతులు చేయించాలని జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదరిశ్మ మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు బాలు, ఉమేంద్ర కోరారు. సోమవారం వారు స్మశాన వాటికలోని చెడిపోయిన చేతి పంపును స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర భంగా వారు మాట్లాడుతూ నెల రోజుల క్రితం చేతి పంపు చెడిపోయిందని దీంతో మృతి చెందిన వారికి సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించేందుకు మృతుల కుటుంబాలు నీరులేక ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. పంచాయతీ కార్యదర్శి వెంటనే స్పందించి చేతి పంపుకు మరమ్మతులు చేయించాలని కోరారు.

# ఎంబీబీఎస్ ఉచిత సీటు సాధించిన మీనుగ వెన్నెల

## -నీట్ పరీక్షలో 5,115 స్టేట్ ర్యాంకు సాధించిన వైనం

ఉరవకొండ, ఆగస్టు 25 ప్రభాతవార్త


విద్యార్థిని మీనుగ వెన్నెలను అభినందిస్తున్న తల్లిదండ్రులు

పట్టణానికి చెందిన మీనుగ వెన్నెల ఎంబీబీఎస్ ఉచిత సీటు సాధించింది. ఈఏడాది మే4న జరిగిన నీట్ పరీక్షలో (నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రెన్స్ ఎగ్జామ్) రాష్ట్రస్థాయిలో5,115 ర్యాంకు (రోల్ నంబర్: 1205202347) సాధించి సీటుదక్కించుకుంది. పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో నివాసముండే మీనుగరాజు, శ్యామల దంపతుల కుమార్తె అయిన మీనుగ వెన్నెల మెడిసిన్‌లో సీటు సాధించడంపట్ల తల్లిదండ్రులతోపాటు స్థానికులు అభినందించారు. ఈ సందర్భంగా మీనుగ వెన్నెల మాట్లాడుతూ తాను తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువుకొని మెడిసిల్‌లో సీటు సాధించానని అన్నారు. వైద్య వృత్తిని చేపట్టి పేద ప్రజలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యమని పేర్కొంది.

# దివ్యాంగుల పెన్షన్ల తొలగింపుకి కూటమి కుట్ర

## వైఎస్ఆర్సీపీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి

కనేకల్లు ఆగస్టు 25 ప్రభాతవార్త


పూలచెర్ల సురేష్,

ఆంధ్రప్రదేశ్లోని దివ్యాంగులు, ఓ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదల పెన్షన్లను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పూలచెర్ల సురేష్, ఆరోపించారు. ఈ సందర్భం గా ఆయన సోమవారం ఒకప్రకటన విడుదల చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే వృద్ధాప్య పింఛన్ హామీని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వస్తున్న పెన్షన్లను కూడా నిలిపివేయడానికి పన్నాగాలు పన్నుతోంది. తొలివిడతగా దివ్యాంగులు, ఆరోగ్య పెన్షన్లపై కన్నేసిందని మండిపడ్డారు. రీవేరిఫికేషన్, రీ–అసెస్‌మెంట్ పేరిట దివ్యాంగులు మళ్లీ వైద్యుల వద్దకు వెళ్లి సర్టిఫికెట్ తెచ్చుకోవాలని బలవంతం చేయడం, వైకల్యం శాతం 40 కంటే తగ్గిందన్న సాకుతో పెన్షన్లు తొలగించడం మానవత్వానికి విరుద్ధమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా, పదిహేనేళ్లుగా పెన్షన్ తీసుకుంటున్న వ్యక్తి ఒక్క రోజులోనే అనర్హుడవడం దారుణం. ఇది ప్రజలను రోడ్డున పడేయడమే. పెన్షన్లు అనేవి పేదల జీవితానికి శ్వాస వంటివని వ్యాఖ్యానించారు. వికలాంగులను మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సింది పోయి, వారిని కక్షియపూర్వకంగా ఇబ్బంది పెట్టడం దారుణమని పూలచెర్ల సురేష్ విమర్శించారు. ప్రభుత్వం వెంటనే పెన్షన్ల తొలగింపు నిర్ణయాన్ని పునరాలోచించి, అర్హులైన ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలు వేరే, పింఛన్లు వేరే. సంక్షేమ పథకాలు ఇవ్వగలిగేది ఒక్క జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమే” అని ఆయన హామీ ఇచ్చారు.

# శివలింగంపై సూర్యకిరణాలు

## 200 సంవత్సరాల నుంచి కూడా ఎప్పుడు కనబడని దృశ్యం ఈరోజు కనబడిందన్న గ్రామ ప్రజలు

శెట్టూరు. ఆగస్టు. 25. ప్రభాతవార్త


శివలింగం పై సూర్య కిరణాలు పడిన దృశ్యం

లక్ష్మంపల్లి గ్రామంలో అతి ప్రాచీన శ్రీకృష్ణదేవరాయల కాలంనాటి నిర్మించబడ్డ శివాలయంలో నేడు ఉదయం సూర్య కిరణాలు నేరుగా స్వామివారి మాల విరాట్ కు తాకడం చూసి గ్రామ ప్రజలు ఆశ్చర్యపోయారు మామూలుగా స్వామి వారికి ఉగాది అమావాస్య రోజున మాత్రమే సూర్యకిరణాలు తాకె వని శ్రావణమాసంలో మరియు ఏ నెలలో కూడా స్వామివారికి సూర్య కిరణాలు తాకేవి కాదని ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం సూర్యకిరణాలు స్వామివారిని దాదాపుగా రెండు గంటల పాటు తాకడం గ్రామస్తులకు శుభసూచకమని గ్రామస్తులు తెలియజేశారు. ఈశ్వరునికి ఎంతో ఇష్టమైన సోమవారం రోజు ఇలాంటి ఘటన జరగడం గ్రామస్తులు ఆశ్చర్యంతో ఆనందిస్తున్నారు. ఇలాంటి ఘటన జరగడం తమ గ్రామానికి శుభసూచకం అని గ్రామస్తులు తెలియజేశారు.

# వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి..

## డి.ఎస్.పి.. విజయ్ కుమార్

పుట్టపర్తి, ఆగస్టు 25, ప్రభాతవార్త

రానున్న వినాయక చవితి పండగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ సూచించారు . జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాలతో సోమవారం సాయంత్రం పుట్టపర్తి లోని సాయి ఆరామంలో పుట్టపర్తి టౌన్ ,పుట్టపర్తి రూరల్ ,బుక్కపట్నం, మండలాలకు చెందిన శాంతియుత ( పీస్ కమిటీ) సభ్యులు, నిర్వాహకులతో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వినాయక చవితి వేడుకల నియమ నిబంధనలను తెలియజేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ అందరూ కలిసి మెలిసి సోదర భావంతో మతసామరస్యానికి ప్రతిగా ఈ వినాయక చవితి పండుగ వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. విగ్రహాల ఏర్పాటులో, నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన నియమావళి తదితర అంశాలపై కమిటీ సభ్యులకు వివరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ అనుమతులు తప్పనిసరిగా పొంది ఉండాలన్నారు. వినాయక మండపాల వద్ద లైటింగ్ ఉండే విధంగా చూసుకోవాలని, రాత్రి వేళల్లో కచ్చితంగా విగ్రహాల వద్ద కమిటీ సభ్యులు ఉండేవిధంగా చూడాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వినాయకుని ప్రతిష్ట నుండి ఊరేగింపు నిమజ్జన చేసేవరకు పోలీసు వారు సూచించిన నియమ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డిఎస్పి కోరారు. ఈ సమావేశంలో సిఐ లు శివాంజనేయులు, సురేష్, ఎస్సైలు లింగన్న కృష్ణమూర్తి, అన్ని మతాల పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు మున్సిపల్ కౌన్సిల్ మీట్

గుత్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమీషనర్ జబ్బార్‌మియాలు తెలిపారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు, తప్పనిసరిగా హాజరుకావాలని వారు కోరారు.

